## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.21.01.2019.**

## భార్యను వేధించిన కేసులో భర్తకు జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మహిళా పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.73/ 2013 సెక్షన్ 498(ఎ), 324 ఐ.పి.సి.** కేసులలో నిందితుడైన పెనమలూరు మండలం, తాడిగడప గ్రామానికి చెందిన పామర్తి సురేష్(34)పై ది.21.01.2019న 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.500 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

పై కేసుకు సంబంధించి విజయవాడ, పటమటకు చెందిన మాదు పద్మశ్రీ అను ఆమెకు 2010వ సంవత్సరంలో పామర్తి సురేష్‌తో పెద్దల సమక్షంలో వివామం జరిగింది. పామర్తి సురేష్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపినీలో ఉద్యోగం చేస్తుండగా వీరికి ఒక పాప సంతానం కలిగినది, పాప పుట్టినప్పటి నుండి పామర్తి సురేష్ తనను పట్టించుకోకుండా పాపను చూడటానికి రాలేదు ఫోన్‌కాల్స్ చేసినా ఎటువంటి సమాదానం రాక పోయే సరికి, 5 నెలల తరువాత తన తల్లి దండ్రులను వెంట పెట్టుకుని హైదరాబాద్‌లో తన భర్త ఉంటున్న ఇంటికి వెళ్ళగా ఆ ఇంటిని పామర్తి సురేష్ కాళీ చేసి వెళ్ళి పోయినట్లు ఇంటి యజమాని చెప్పడంతో అక్కడ నుండి విజయవాడ పటమట తన ఇంటికి రావడం జరిగింది.

20 నెలల తరువాత తన భర్త సురేష్ గురించి ఎదురుచూచి తన అత్తమామలు ఉండే తాడిగడప తన తల్లిదండ్రులను వెంట పెట్టుకుని వెళ్ళి తన భర్త గురించి అడుగగా, తన అత్తమామలు తనకు ఆడ పిల్ల పుట్టి నందుకు అదనపు కట్నం ఇవ్వమనగా తన తండ్రి గారు వారికి ఉన్న అటువంటి ఎకరంనర్ర పోలాన్ని పాప పేరును పెట్టడానికి అంగీకరించనందున ది.05.05.2013న పెద్దల సమక్షంలో పద్మశ్రీని కాపురానికి తేసుకుని వెళ్ళడం జరిగింది.

హైదరాబాదు కాపురానికి వెళ్ళినప్పటి నుండి తన భర్త పాప పేరును పెట్టిన పొలాన్ని అమ్మి నగదును తీసుకుని రమ్మని లేక పోతే విడాకులు ఇవ్వమని, పద్మశ్రీ చనిపోతే సురేష్‌కు వేరే వివాహం చేస్తే అధిక కట్నం వస్తుందని శారిరకంగా మానశికంగా వేధించి పద్మశ్రీని సురేష్ బెల్ట్‌తో కొట్టడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళా పోలీస్‌స్టేషన్ డబ్ల్యూ.హెచ్.సి విజయకుమారి గారు కేసులు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నిందితుడైన పెనమలూరు మండలం, తాడిగడప గ్రామానికి చెందిన పామర్తి సురేష్(34)ను ది.24.06.2013న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా పెనమలూరు మండలం, తాడిగడప గ్రామానికి చెందిన పామర్తి సురేష్(34)పై కోర్టులో నేరం రుజువైనందున 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు, ఈ రోజు అనగా ది.21.01.2019న నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.500 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో ఐదుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---